# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 05 / సంచిక : 8 / మార్చి - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం


### సౌందర్యం ఇపుడు సరికొత్తగా...



నేటి ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వర్చస్సు కోసం ఎంతో మంది పెద్దపెద్ద నగరాలకు వెళ్లి అధిక వ్యయప్రయాసలకు ఓర్చి ఆధునిక వైద్య చికిత్సలు పొందుతున్నారు.

3లో...

### ఆనందం పదింతలైంది...



శ్రీ వెంకట సుప్రజకు నవ మాసాలు నిండాయి కుటుంబ సభ్యుల మనస్సులు సంతోషం తో నిండాయి. బాలింత సమ యం నుండి మాతృసేవా పథకం ద్వారా సేవలందుకుంటున్న శ్రీ వెంకట సుప్రజ కాన్పు అనంతరం బిడ్డకు జన్మనిచ్చింది.

4లో...

### చెమటకాయల నుంచి సత్వర ఉపశమనం




వేసవికాలం వచ్చిందంటే చాలు మండే ఎండలు, భరించ లేని చెమట. ఇది అందరికీ తెలిసి నదే. వేడిమి, చెమట కొన్నిసార్లు ఇవే కాదు చెమటకాయలూ మొద లవుతాయి. ఈ కాలంలో ఇది చాలా మందిని బాధించే సమస్య.

5లో...

# 'ఆత్మీయ'త పంచిన కిడ్నీ దాతలు... నిక్షేపమైన జీవనం గడిపే గ్రహీతల 'సదస్సు'

- కిడ్ని గ్రహీతల ఆత్మీయ సదస్సులో ఉద్ఘాటించిన నిపుణులు
- కిడ్నిమార్పిడితో సురక్షితంగా జీవించవచ్చు.
- ప్రపంచస్థాయి ప్రమాణాలు కలిగిన కిడ్ని ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ గల హాస్పిటల్

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న వారు సురక్షితంగా జీవించవచ్చని నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజి విభాగాధిపతి డా॥ కె. ప్రవీణ్ కుమార్, యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి గార్లు వెల్లడించారు. శనివారం నారాయణ సూపర్ స్పెషాలిటీ విభాగంలోని బీసీ రాయ్ గ్యాలరీలో గత ఐదు సంవత్సరముల క్రితం కిడ్నీ మార్పిడి చేయంచుకున్నవారు మరియు కిడ్నీ దానం చేసిన వారిరువురితో ఆత్మీయ సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా॥ కె. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కిడ్నీ మార్పిడి చేయించుకున్న వారు గానీ, దానం చేసిన వారు గానీ ఎక్కువ కాలం జీవించలేరని, సాధారణ జీవితం గడపలేరని చాలా మంది అపోహ



పడుతున్నారని అంటూ ఇది కేవలం అపోహ మాత్రమే అని తెలియజేసేందుకు ఈ సమావేశము ఏర్పాటు చేశామన్నారు. ఐదు సంవత్సరములకు ముందు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నవారు, కిడ్నీ దానం ఇచ్చిన వారు ప్రస్తుతం ఎంత సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నారో ఇప్పుడు ప్రత్యక్షంగా చూడవచ్చు అని అన్నారు. ఈ సమావేశంలో రక్త సంబంధీకుల ద్వారా కిడ్నీ పొందిన వారే కాకుండా ప్రమాదాలలో గాయపడి బ్రెయన్ డెడ్ అయిన తరువాత ఆ రోగి యొక్క కుటుంబ సభ్యుల ఔదార్యంతో అవయవదానం (జీవన్‌దాన్ ట్రస్టు) ద్వారా కిడ్నీ పొందిన వారు కూడా ఉన్నారన్నారు.




కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు ప్రత్యేక నైపుణ్యం కలిగిన సూపర్ స్పెషలిస్ట్ నెఫ్రాలజి మరియు యూరాలజీ బృందం... ప్రపంచ స్థాయి ప్రమాణాలు కలిగిన కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ వంటి సౌకర్యాలు నారాయణ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు అందుబాటులో ఉన్నందువల్లే, దక్షిణ భారతదేశంలో అత్యధిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా జరిగాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న ప్రైవేట్ మెడికల్ కాలేజి హాస్పిటల్స్‌లలో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సను మొదట నిర్వహించింది నారాయణ హాస్పిటల్ అని తెలియజేశారు. ఇప్పటి వరకూ సుమారుగా 100 మందికి ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు జరిగాయన్నారు. కేవలం డయాలసిస్‌తోనే కాలం వెల్లబుచ్చకుండా కిడ్నీ దానంతో రక్త సంబంధీకులు ముందుకు వచ్చి వ్యాధిగ్రస్తులకు సాధారణ జీవితాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు.

యూరాలజి విభాగాధిపతి డా॥ మల్లిఖార్జున రెడ్డి మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ లోని నెఫ్రాలజి మరియు యూరాలజి విభాగాలు చాలా శక్తివంతంగా ఉండడం వల్లే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతం అవుతున్నాయన్నారు. కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు, కిడ్నీ దానం చేసిన వారు క్రమం తప్పకుండా వైద్యుల సూచనలు, సలహాలు పొందాలన్నారు. ప్రత్యేక శిక్షణ పొందిన నర్సింగ్ మరియు టెక్నికల్ స్టాఫ్ ద్వారా మా వైద్య బృందం ఎప్పటికప్పుడు రోగి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని తగిన సూచనలు అందిస్తామన్నారు. నారాయణ హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గారు మాట్లాడుతూ నారాయణ నెఫ్రాలజి మరియు యూరాలజి విభాగాలు దక్షిణ భారతదేశంలో ఒక ప్రముఖ స్థానం కలిగి ఉన్నాయన్నారు. ఇప్పటి వరకూ 100కు పైగా కిడ్నీ ప్లాంట్ శస్త్రచికిత్సలు, ప్రతి నెలా రెండు వేలకు పైగా డయాలసిస్‌లు చేస్తూ అరుదైన ఘనతను సాధించిందన్నారు. జీవన్‌దాన్ ట్రస్ట్ ద్వారా మొట్టమొదటి అవయవదానము గుర్తింపు పొందిన మొదటి హాస్పిటల్ "నారాయణ" అని తెలిపారు.

నాణ్యత, నైపుణ్యాలలో ప్రపంచస్థాయి వైద్య బృందంతోపాటు ఆధునిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ యూనిట్ కలిగి ఉండడం నారాయణ హాస్పిటల్ ప్రత్యేకమని అన్నారు. ఈ రోజు 5 సం॥ల క్రితం కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నవారు. అందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఈ సమావేశానికి రావడం మా వైద్య బృందం ఘనత అని తెలియజేశారు. కిడ్నీ వ్యాధి గ్రస్తులు వారి కుటుంబ సభ్యులు అపోహలు వీడి, కిడ్నీ మార్పిడి చేయించుకుని, సంపూర్ణ ఆరోగ్యవంతులు కాగలరని ఆశిస్తున్నట్లు తెలిపారు.

డా॥ ఎన్.టి.ఆర్ ఆరోగ్య సేవా జిల్లా కోఆర్డినేటర్ డా॥ దయాకర్ గారు మాట్లాడుతూ నారాయణ హాస్పిటల్ నెఫ్రాలజి మరియు యూరాలజి విభాగము యొక్క సేవలు ఆదర్శనీయమంటూ.. అత్యధిక డయాలసిస్‌లు, అత్యధిక కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్సలు



విజయవంతంగా చేస్తూ తెలుగు రాష్ట్రాలలో మన జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిందన్నారు. ఈ రోజు 5 సంవత్సరములకు ముందు కిడ్నీ దానం చేసిన వారు, కిడ్నీ మార్పిడి చేయించుకున్నవారు అందరూ **(ఆరోగ్యశ్రీ)** ప్రస్తుతం డా॥ ఎన్.టి.ఆర్ వైద్యసేవా పథకం లోనే చేయించుకోవడం విశేషమన్నారు. కిడ్నీ దానం ఇచ్చిన వారందరికీ డా॥ ఎన్.టి.ఆర్ వైద్య సేవా ట్రస్ట్ తరపున ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు.


2వ పేజీలో... మెదడులో ఏర్పడిన క్లాట్స్ గుండె, మూత్రనాళ సమస్యలు
3వ పేజీలో... సౌందర్యం సరిక్రొత్తగా లాలాజల గ్రంధుల సమస్య
4వ పేజీలో... స్పందన ప్రశ్నా - సమాధానం
5వ పేజీలో... చిరచిరలాడే చర్మం సత్వర ఉపశమనం
6వ పేజీలో... వైద్య ఆచార్య సంక్షిప్త సమాచారం


శస్త్ర విజయం

# న్యూరో నావిగేషన్ సహాయంతో మెదడులో క్లిష్టమైన ఎన్యూరిజంకు విజయవంతంగా శస్త్రచికిత్స

## నారాయణ హాస్పిటల్ లోని న్యూరోసర్జరీ విభాగం డాక్టర్ల ఘనత

నెల్లూరు జిల్లా చిల్లకూరుకు చెందిన వెంకటయ్య (49) అనే వ్యక్తి అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో అతని కుటుంబ సభ్యులు వెంటనే అతనిని నెల్లూరు నారాయణ హాస్పిటల్ లోని ఎమర్జెన్సీ విభాగానికి తీసుకొచ్చారు.

నారాయణ ఆసుపత్రిలోని ప్రముఖ న్యూరోసర్జన్ డా॥ సాయి కిరణ్ అతనికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, బ్రెయిన్ లో రక్తస్రావం (సబ్ఎరక్నాయిడ్ హిమరేజ్) కారణంగా అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు గుర్తించి రక్తస్రావంకు కారణమైన మెదడులోని రక్తనాళంలో ఏర్పడిన ఎన్యూరిజంకు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.



ఈ సందర్భంగా డా॥ సాయికిరణ్ మాట్లాడుతూ క్లిష్టమైన డాకా (DACA) ఎన్యూరిజంను న్యూరో నావిగేషన్ (Medtronic S7) సిస్టమ్ సహాయంతో విజయవంతంగా క్లిప్ చేశామని, ఇటువంటి శస్త్రచికిత్సలలో న్యూరో నావిగేషన్ సిస్టమ్ చాలా కీలకమని, న్యూరోనావి గేషన్ సిస్టమ్ సహాయంతో ఎన్యూరిజం ఉన్న ప్రదేశాన్ని ఖచ్చితంగా నిర్ధారించడం జరుగుతుందని తద్వారా శస్త్రచికిత్స సులభతరం అవుతుందని, ఇంట్రా ఆపరేటివ్ ఇండోసైయనిన్ గ్రీన్ వీడియో యాంజియోగ్రఫీ సదుపాయం అందుబాటులో ఉండడం వలన శస్త్రచికిత్స విజయవంతంగా అయినట్లు ఆపరేషన్ జరిగే సమయంలోనే నిర్ధారించామని తెలిపారు. హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ (Leica OH6), న్యూరో వాస్కులార్ డాప్లర్, ఇంట్రా ఆపరేటివ్ న్యూరోఫిజియలాజికల్ మానిటర్ వంటి అధునాతన వైద్య పరికరాలు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండడం వలనే అనతి కాలంలోనే ఇరవైకి పైగా క్లిష్టమైన ఎన్యూరిజంలకు శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం వెనుక నిష్ణాతులైన మరియు అనుభవజ్ఞులైన న్యూరోసర్జరీ డాక్టర్ల బృందం (డా॥ అమిత్ అగర్వాల్, డా॥ విద్యాసాగర్, డా॥ కిరణ్ కుమార్) మరియు న్యూరో అనస్థీషియా డాక్టర్ల బృందం (డా॥ అనిల్, డా॥ రాజేష్) కృషి ఉందని తెలిపారు.



ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను డా॥ ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవా పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందని, నెల్లూరు మరియు చుట్టుపక్కల జిల్లాల ప్రజలందరికీ ఇటువంటి క్లిష్టమైన మెదడు ఆపరేషన్లు అందుబాటులో ఉంచాలన్న సంకల్పంతో అత్యంత ఖరీదైన అధునాతన వైద్య పరికరాలను, అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందంను న్యూరోసర్జరీ విభాగంలో అందుబాటులో ఉంచామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి, న్యూరోసర్జరీ డాక్టర్లు డా॥ సాయి కిరణ్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ విద్యాసాగర్, డా॥ వి.ఎ. కిరణ్‌కుమార్, న్యూరో అనస్థీటిస్ట్ డా॥ అనిల్, హాస్పిటల్ ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## గుండె మరియు మూత్రనాళ సంబంధిత...

# కొరకరాని సమస్యలను... కొలిక్కి తెచ్చిన వైద్యులు

### హైరిస్క్ పేషంట్‌కు లేజర్ శస్త్రచికిత్స విజయవంతం
### నారాయణ యూరాలజి వైద్యుల ఘనత

చింతారెడ్డిపాళెం లోని నారాయణ హాస్పిటల్, యూరాలజి విభాగం వారు హైరిస్క్ కలిగిన పేషంట్‌కు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.




మూత్ర సంబంధిత సమస్యతో బాధపడుతున్న 55 సంవత్సరముల పురుషుడు ఎన్నో హాస్పిటల్స్‌ను సంప్రదించగా తనకు ఉన్న మూత్ర సమస్యకు ఆపరేషన్ అవసరమవుతుందని, అతనికి గుండె సమస్య ఉందని, ఇది వరకే రెండు స్టంట్లు వేసి ఉండడం, రక్తం పలచబడేందుకు వాడే మందులు తప్పనిసరిగా ఆపకుండా వాడాల్సి ఉండడం, వంటి కారణాల వలన శస్త్రచికిత్స చేయలేమని అతనికి తెలిపారు.

తన సన్నిహితుల, బంధువుల సలహా మేరకు అతను నారాయణ హాస్పిటల్, యూరాలజి విభాగాన్ని సంప్రదించాడు. అతనికి ప్రత్యేకమయిన పరీక్షలు నిర్వహించిన నారాయణ వైద్యులు, మూత్ర నాళంలో అబ్‌స్ట్రక్షన్ ఉందని, దీనివలన కిడ్నీకి సమస్య ఎదురవుతుందని వివరించి, ప్రత్యేకమైన లేజర్ పద్ధతిలో శస్త్రచికిత్స నిర్వహించవచ్చునని ధైర్యం చెప్పి వారి అనుమతితో విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.

ఇలాంటి ప్రత్యేకమైన లేజర్ పరికరాల ద్వారా శస్త్రచికిత్సలు నిర్వహించడం వలన ఇలాంటి గుండె సమస్యలు ఉండి రక్తం పలచబడటానికి మందులు వాడే పేషంట్లకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి లేజర్ మెషిన్‌లు రెండు కలిగిన ఏకైక హాస్పిటల్ నారాయణ అని, ఒక దానితో కిడ్నీలో రాళ్లను మరియు రెండవ దానితో ప్రోస్టేట్ ఆపరేషన్లు నిర్వహించవచ్చని నారాయణ హాస్పిటల్ యూరాలజి విభాగాధిపతి డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి గారు తెలిపారు.

లేజర్ మెషిన్ ద్వారా ఆపరేషన్ నిర్వహించడం వలన లాభాల గురించి డా॥ వేదమూర్తి రెడ్డి గారు వివరించారు. లేజర్ మెషిన్ ద్వారా ఆపరేషన్ నిర్వహించడం వలన చాలా తక్కువ రక్తస్రావం జరుగుతుందని, రోగి త్వరగా కోలుకుని తన దైనందిన కార్యక్రమాలలో పాల్గొనడం, నపుంసకత్వం లేకుండా పోవడం వంటి ఉపయోగాలు ఉంటాయని, ప్రోస్టేట్ గ్రంధిని పూర్తిగా తొలగించవచ్చునని తెలిపారు. అలాగే లేజర్ పద్ధతిలో కిడ్నీలో రాళ్లకు ఆపరేషన్ చేయడం వలన ఆపరేషన్ కోసం ప్రత్యేకంగా రంధ్రం చేయాల్సిన అవసరంఉండదని, కిడ్నీలో ఉన్న ఇతర రాళ్లను కూడా తొలగించే వీలుంటుందని, కిడ్నీ రాళ్లను పూర్తిగా తొలగించడమే కాకుండా మూత్రాశయంలో ఉన్న చిన్న చిన్న ట్యూమర్స్‌ను కూడా తొలగించవచ్చునని, ఆపరేషన్ వలన రక్తస్రావం ఉండదని, రోగి త్వరగా కోలుకుని తన దైనందిన కార్యక్రమాల్లో పాల్గొనవచ్చునని, ఇలా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయని, ఈ లేజర్ ఆపరేషన్స్ నారాయణ హాస్పిటల్ నిర్విఘ్నంగా నిర్వహిస్తుందని తెలిపారు.



డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డి
యూరాలజీ విభాగాధిపతి
నారాయణ హాస్పిటల్

ఎంతో ఖరీదైన ఇలాంటి శస్త్రచికిత్సలను సామాన్యుడికి అందుబాటులో ఉంచాలనే ఉద్దేశ్యంతో నారాయణ మాస్పిటల్ యాజమాన్యం ఇక్కడ అందుబాటులో ఉంచిందని, నెల్లూరు మరియు పరిసర జిల్లాల ప్రజలు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గారు, సీఈవో డా॥ విజయమోహన్ రెడ్డి గార్లు తెలిపారు.

యూరాలజి విభాగంలో నిర్వహించే ప్రత్యేక ఆపరేషన్లు, చికిత్సల గురించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే 7331168830 నంబరును సంప్రదించగలరని ఏజీఎం భాస్కర్‌రెడ్డి, మరియు మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణ గార్లు తెలిపారు.

# సౌందర్యం ఇపుడు సరికొత్తగా...

**అందం పెంచే ఆధునిక వైద్యం నేడు సామాన్యుడికి కూడా**

**నారాయణ చర్మవ్యాధుల విభాగంలో అత్యంత అధునాతన వైద్య పరికరాలు**

నేటి ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వర్ఛస్సు కోసం ఎంతో మంది పెద్దపెద్ద నగరాలకు వెళ్లి అధిక




వ్యయప్రయాసలకు ఓర్చి ఆధునిక వైద్య చికిత్సలు పొందుతున్నారు. ఇక మీదట అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ ప్రసిద్ధి చెందిన వైద్య పరికరాల సహాయంతో ప్రత్యేక నైపుణ్యం కలిగిన డాక్టర్ల పర్యవేక్షణలో కాస్మొటాలజి విభాగాన్ని నారాయణ హాస్పిటల్ ప్రారంభించింది. అవాంఛిత రోమాలు గానీ, మొటిమల వలన పడ్డ గుంటలు గానీ, పుట్టుమచ్చలు గానీ, సొరియాసిస్, బొల్లి వంటి చర్మ వ్యాధులకు అత్యంత అధునాతన లేజర్ వైద్య పరికరాలను ప్రారంభించడం జరిగింది. మరియు చాలా కాలంగా మానని పుండ్లకు కూడా PRP, PRF థెరపిని కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. అంతేకాకుండా ముఖవర్ఛస్సు కోసం సరికొత్త లేజర్ పరికరం ద్వారా ముఖం పై కాంతి వచ్చేలా ఆధునిక థెరపీని అందుబాటులోకి తేవడం జరిగింది.

చర్మవ్యాధుల విభాగంలో ఆధునిక వైద్య సేవలు అందరికి అందుబాటులో ఉంటాయని, ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోవలసినదిగా మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గారు కోరారు. ఈ సమావేశంలో చర్మవ్యాధుల విభాగాధిపతి డా॥ ఎ.



విజయమోహన్ రావు గారు, డా॥ ఎన్. ప్రణీత్ గారు, డా॥ వై. శ్వేత గారు తదితరులు పాల్గొన్నారు.

# కంటి చూపు రక్షణకై అవగాహన ర్యాలి

**నీటి కాసుల వ్యాధిపై ప్రత్యేక అవగాహన**

నీటికాసుల (గ్లకోమా) వ్యాధి వలన ప్రతి ఏడాది సుమారుగా 10 లక్షల మంది శాశ్వతంగా




చూపుకోల్పోతున్నారు. ప్రపంచ గ్లకోమా వ్యాధి అవగాహన వారోత్సవాలలో భాగంగా నారాయణ మెడికల్ కళాశాల హాస్పిటల్ కంటి వైద్య విభాగం ఆద్వర్యంలో, ది ప్రైవేట్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో గ్లకోమా అవగాహన ర్యాలి జరిగింది. ఈ ర్యాలీని నారాయణ హాస్పిటల్ డిప్యూటి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ దేసు రామమోహన్ గారు ప్రారంభించగా, కంటి వ్యాధుల చికిత్సా విభాగాధిపతి డా॥ సులేమాన్ గారు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ కుమార్ అమృత్ గారు మాట్లాడుతూ కేవలం అవగాహనతోనే ఈ వ్యాధిని నయం చేసుకోవచ్చని, ముఖ్యంగా 40 సంవత్సరములు వయస్సు దాటిన వారు, షుగర్ వ్యాధి, రక్తపోటు గల వారు తప్పనిసరిగా ప్రతి సంవత్సరం గ్లకోమా వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలని పిలుపునిచ్చారు. మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ డా॥ మొహిద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు ఈ వ్యాధి పట్ల సరైన అవగాహన లేదని, ఎక్కువ కాలం స్టిరాయిడ్ మందులు వాడేవారు మరియు తల్లిదండ్రులు ఈ వ్యాధి సోకిన వారు అయితే వారి పిల్లలకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ ర్యాలీలో పి.ఎం.పి అధ్యక్షులు వేణుగోపాల్, శేషయ్య, ప్రసాద్, శ్రీనివాసులు, కంటి వ్యాధుల విభాగంలోని పీజీ వైద్యులు, పీఆర్‌వో హర్షవర్ధన్, నందకిషోర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీలో రాళ్ళు – ప్రొస్టేట్ గ్రంధి సమస్యలపై అవగాహన కార్యక్రమం



*రోటరీక్లబ్ అసోసియేషన్ విశ్రాంత ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న నారాయణ హాస్పిటల్ యూరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డా॥ ఎన్. మల్లిఖార్జున రెడ్డిగారు*


కిడ్నీలో రాళ్ళు ప్రొస్టేట్ గ్రంధి సమస్యలను ఎలా ఎదుర్కోవాలి ఆయా వ్యాధి గ్రస్తులు పాటించవలసిన నియమాలు నివారణకు తగు మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమమం మార్చి 20, 2018న రోటరీ క్లబ్ అసోసియేషన్‌లో జరిగినది.

# లాలాజల గ్రంధుల సమస్య... పరిష్కారం



**డా॥ రమేష్ బాబు**
**అసిస్టెంట్ ప్రొఫెసర్**
**చెవి, ముక్కు, గొంతు వ్యాధుల చికిత్సా విభాగం**
**నారాయణ హాస్పిటల్**

నెల్లూరు నగరంలోని వేదాయపాళెంకు చెందిన వెంకటరావు(63) అనే వ్యక్తి గత



రెండు సంవత్సరాలుగా నోటి నుండి దుర్వాసన, ఎంగిలి (SALIVA) ఊరడం తక్కువ అవడం, కుడి దవడ కింద నొప్పి, నాలుక కదలికలు నొప్పిగా ఉండడం వంటి సమస్యలతో నారాయణ హాస్పిటల్‌లోని చెవి, ముక్కు మరియు గొంతు వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ రమేష్ బాబు గారిని సంప్రదించాడు.

డాక్టర్ రమేష్ బాబు వెంకటరావును నిశితంగా పరిశీలించి, అతనికి అవసరమైన వైద్య పరీక్షలతోపాటు అల్ట్రాసౌండ్, CT స్కాన్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో అతనికి Right Sub mandibular Gland Sialadenitis with Calculi (కుడి దవడ కింది లాలాజల గ్రంధిలో చీము తోపాటు రాయి) కూడా ఏర్పడిందని నిర్ధారించారు.

బాగా చీము పట్టిన లాలాజల గ్రంధిని తొలగించడం తోపాటు, వాటిలో ఏర్పడిన రాయిని కూడా శస్త్రచికిత్స (Sub Mandibular Gland Excision) ద్వారా విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా డా॥ రమేష్ బాబు మాట్లాడుతూ ఆ రాయి (Calculi) చిన్న నిమ్మకాయ పరిమాణంలో 3×3 సె.మీ పరిమాణంలో ఉందని, సహజంగా మనకి లాలాజల గ్రంధులు కుడి మరియు ఎడమ వైపు దవడ పైన క్రింది భాగంలో జతలుగా ఉంటాయని, వీటి నుండి ఊరే లాలాజలం వలన మనం ఆహారం నమలడానికి మరియు నోటి ద్వారా మింగడానికి తోడ్పడతాయని, వీటిలో తలెత్తే సమస్యల వలన ఎంగిలి తక్కువ అవడం, నోటి నుండి దుర్వాసన, నాలుక కదలిక నొప్పితో, క్రమంగా రాళ్లు ఏర్పడి, మింగడం కూడా కష్టమవుతుందని తెలిపారు. సమస్య చిన్నదిగా ఉన్నపుడే సంప్రదిస్తే మందుల ద్వారా చికిత్సతోనే నయం చేయవచ్చునని తెలిపారు. ఈ శస్త్రచికిత్స విజయవంతం అయ్యేందుకు సహకరించిన మత్తు వైద్య విభాగాధిపతి డా॥ పి. నరసింహారెడ్డి గారికి, ఆపరేషన్ తక్కువ ఖర్చుతో నిర్వహించేందుకు సహకరించిన మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా డా॥ శ్రీరాంసతీష్ గారు మాట్లాడుతూ ఎక్కువ ఖర్చుతో కూడుకున్న ఆపరేషన్లను సామాన్యుడికి కూడా అందుబాటులో ఉంచి, మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందించేందుకు సహకరిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

పేషంట్ వెంకటరావు మాట్లాడుతూ ఈ సమస్య వలన తనకు చాలా ఇబ్బందిగా ఉండేదని, ఖర్చుతో కూడుకున్న, క్లిష్టమైన ఈ ఆపరేషన్‌ను చెన్నై, బెంగుళూరు వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని, డాక్టర్ రమేష్ బాబుకు, నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి ఋణపడి ఉంటానని తెలిపాడు.

# మాతృసేవా పథకం

## నవ జాత శిశువుకూ గట్టి భద్రత

## స్పందన...



డా॥ గోకుల్ కృష్ణన్
నియోనెటాలజిస్ట్, చిన్నపిల్లల విభాగం
నారాయణ హాస్పిటల్



నేను నారాయణ మాతృ సేవా పథకం లో చేరి కాన్పు చేయించుకున్నాను. 1.5 కేజీ తక్కువ బరువుతో పాప జన్మించింది. చాలా తక్కువ బరువుతో పుట్టడంతో పాపను చిన్న పిల్లల ఐసీయూలో ఉంచాల్సి వచ్చింది. పాపకు అవసరమైన చికిత్స అందించి, పూర్తి ఆరోగ్యంతో మా పాపను మాకు అప్పగించారు. నాకు కాన్పు అయ్యేందుకు గానీ, తక్కువ బరువుతో పుట్టిన మా పాపకు చికిత్స చేసేందుకు గానీ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. ఇంత గొప్ప సేవలు అందిస్తున్న నారాయణ హాస్పిటల్ యజమాన్యానికి నా కృతజ్ఞతలు.

- **గంగమ్మ,** చింతవరం, చిల్లకూరు (మం.) నెల్లూరు
సెల్ : 9502984792

శ్రీ వెంకట సుప్రజకు నవమాసాలు నిండాయి... ఈ కుటుంబంలోకి బుజ్జిపాపాయి రాబోతున్నందుకు కుటుంబ సభ్యుల మనస్సులు సంతోషంతో నిండాయి. బాలింత సమయం నుండి మాతృసేవా పథకం ద్వారా సేవలందుకుంటున్న శ్రీ వెంకట సుప్రజ కాన్పు అనంతరం బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డ వుండవలసిన బరువుకంటే తక్కువగా (1.5 కేజీ) ఉండడంతో వైద్యులు వెంటనే తగు చర్యలు తీసుకొని ఇంక్యుబేటర్‌లో వుంచి... శిశువు ఆరోగ్యంగా వుండేలా పూర్తి భద్రత కల్పించి మా ఆనందానికి కారణమయ్యారు. సిబ్బంది కూడా ఎంతో సహకరించారు. ఈ సేవలన్నీ నారాయణలో పూర్తి ఉచితంగా అందుకున్నాము. ఈ పథకం ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- **వెంకటశేషయ్య,** ఆటోడ్రైవర్, సంగం, నెల్లూరు
సెల్ : 7730881988

కాన్పు కోసమే వేలు ఖర్చు పెట్టాల్సిన ఈ రోజుల్లో, కాన్పు తరువాత బిడ్డ పరిస్థితి ప్రమాదకరంగా ఉంటే ఇక ఖర్చు విషయం చెప్పనవసరం లేదు. నాకు 1 కేజీ 600 గ్రాముల తక్కువ బరువుతో పాప పుట్టింది. పాపను చిన్నపిల్లల ఐసియూ లో ఉంచాల్సి వచ్చింది. మేము చాలా ఆందోళన చెందాము. డా॥ గోకుల్‌కృష్ణన్ గారు మా పాపను కాపాడి మాకు అప్పగించారు. మాకు ఎటువంటి ఖర్చు లేకుండా ఆర్థికంగా మాకు వెసులుబాటు కల్పించిన నారాయణ హాస్పిటల్ కు ఋణపడి ఉంటాము.

- **షేక్. కరిష్మా,** డైకస్‌రోడ్డు, నెల్లూరు
సెల్ : 8008130725

నారాయణ హాస్పిటల్ లో మాకు లభించిన సేవల గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఉచితంగా కాన్పు చేశారు, మగ బిడ్డకు జన్మనిచ్చాను. బాబు భరువు కేవలం 1 కేజీ 400 గ్రాములు, చాలా ప్రమాదకర పరిస్థితిలో బాబు ఉన్నాడు. ఐసియూలో చికిత్స చేసి మా కుటుంబానికి వారసుడుని అందించారు. మా ఆనందానికి హద్దుల్లేవు. నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

- **మహాలక్ష్మీ,** మైపాడు గేటు, నెల్లూరు
సెల్ : 8374757637

మా అమ్మాయికి మాతృసేవా పథకం ద్వారా ప్రసవ సదుపాయం ఉచితంగా అందుకున్నాం. అయితే శిశువు తక్కువ బరువు (1.7 కేజి)తో జన్మించడంతో కుటుంబ సభ్యులమంతా నిరాశకు గురయ్యాము, ఆ సమయం హాస్పిటల్‌లో నియోనెటాలజిస్ట్‌గా వైద్య సేవలందిస్తున్న డా॥ గోకుల కృష్ణన్ గారు బేబీ భద్రతపై మాకెంతో భరోసా ఇచ్చారు. హాస్పిటల్‌లో అన్ని సదుపాయాలున్నాయంటూ మాకు ఎటువంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా శిశువుకు ఉచిత సేవలందించి హెల్తీ బేబీగా మార్చి తదుపరి పాటించవలసిన సూచనలు తెలియజేశారు. తల్లి బిడ్డను క్షేమంగా మాకందించిన వైద్య సిబ్బందికి సదా కృతజ్ఞతలు

- **మల్లేశ్వరి**, దర్గామిట్ట, నెల్లూరు
సెల్ : 7095708556

**ఈ మాతృసేవా పథకం అందించే సేవలతో మా ఆనందం పదింతలైంది...**

## ప్రశ్న - సమాధానం

# వడ దెబ్బ... తగు ప్రాధమిక చికిత్సలు



డా॥ అగస్టిన్ రాజ్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సాధారణ వ్యాధుల చికిత్సా విభాగం

**ప్ర : హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) అంటే ఏమిటి?**

జ : హీట్ స్ట్రోక్ అనగా, శరీరము అధిక ఉష్ణోగ్రతకి గురి అయినపుడు, ఆ అధిక ఉష్ణోగ్రత వలన మన శరీరములో శారీరక పరమైన, నాడీ వ్యవస్థ పరమైన వ్యాధి లక్షణాలు కనపడటం. సాధారణంగా మన శరీరంలో జరుగు రసాయన చర్యల వలన (మెటబాలిజం) హీట్ జెనెరేట్ అవుతుంది. అలా ఉత్పత్తి అయిన "వేడి" మన శరీరంలోని ఉష్ణ సమతల్యతని కాపాడె అవయువాలు అయిన చర్మం



ద్వారా చెమట (స్వెట్) వలన గానీ బయటకు పంపబడుతుంది. కానీ మన శరీరము అధిక ఉష్ణోగ్రతలకి కానీ, డీహైడ్రేషన్‌కి కానీ గురైనపుడు పైన చెప్పిన రక్షణ మార్గాలు (చర్మము, ఊపిరితిత్తులు) సరిగా పని చేయవు. అందువలన మన శరీరపు ఉష్ణోగ్రత ఒక్కసారిగా $43^{0}$ డిగ్రీల సెంటిగ్రేడ్ కి చేరుకుంటుంది. ఇదే హీట్‌స్ట్రోక్.

**ప్ర : ఈ హీట్ స్ట్రోక్‌కు గురయ్యే అవకాశం ఎవరికి ఎక్కువ ఉంటుంది?**

జ : సాధారణంగా హీట్‌స్ట్రోక్‌కి గురి అయ్యే అవకాశం ఎక్కువగా ఉండే వాళ్లు చిన్నపిల్లలు (2 సం॥ల లోపు), బాగా పెద్ద వాళ్లు, క్రీడాకారులు, ఎక్కువగా ఒపెన్ స్థలాలలో పనిచేస్తూ ప్రత్యక్షంగా సూర్యరశ్మికి గురిఅయ్యే వారు.

**ప్ర : హీట్ స్ట్రోక్ (వడదెబ్బ) లక్షణాలు ఎలా ఉంటాయి?**

జ : అధిక శరీర ఉష్ణోగ్రత, శరీరం పొడి బారటం, దప్పిక ఎక్కువ అవ్వడం, వాంతులు అవ్వడం, నీరసం, దడ, ఆయాసం, గుండె వేగంగా కొట్టుకోవడం, కన్ఫ్యూజన్, చిరాకు, స్థలము-సమయం తెలియకపోవడం, భ్రమలతో కూడుకున్న ఆలోచనలు కలగడం, చివరిగా స్పృహ కోల్పోవడం (తెలివి తప్పిపోవడం).

**ప్ర : ఈ వడదెబ్బకు చికిత్స ఏమిటి?**

జ : వడదెబ్బ అనేది ఒక మెడికల్ ఎమర్జెన్సీ అత్యవసరంగా చికిత్స చేయవలసి ఉంటుంది, లేకపోతే ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం. కాని కొద్దిపాటి జాగ్రత్తలతో కూడుకున్న ప్రధమచికిత్సకే చాలా త్వరగా కోలుకుంటారు. మొదటిగా పేషంట్ని చల్లపరచాలి, చల్లని నీటి ఆవిరిని కానీ నీరు కానీ మొత్తం శరీరం అంతా సమంగా అప్లై చేయాలి, చల్లని నీరు అవిరి రూపంలో ఐతే శరీరం అంతా సమంగా ఉంటుంది. చల్లని ఐస్ వాటర్ లో తడిసిన వస్త్రాలను కప్పాలి, భుజాలు కింద (ఆక్జిల్ల), గజ్జల్లోను చల్లని ఐస్ ముక్కలు వుంచాలి, ఇవి చేస్తూ 108 సర్వీస్‌కి కానీ దగ్గరలో ఉన్న హాస్పిటల్‌కి కానీ తీసుకు వెళ్లాలి. అక్కడ ఏమైనా కాంప్లికేషన్స్ ఉంటే వారు తగురీతిలో స్పందిస్తారు.

**ప్ర : ఈ వడదెబ్బ బారిన పడకుండా నివారణోపాయలు ఉన్నాయా?**

జ : వడ దెబ్బకి గురి కాకుండా తగు నివారణోపాయాలు తీసుకుంటే చాలా మంచిది అవి ఏమిటంటే తరచుగా చల్లని నీరు త్రాగడం, బయట పని చేసే వాళ్లు అప్పుడప్పుడు విరామం తీసుకోవడం, సాధ్యమైన వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో తిరగకూడదు. వేసవిలో తెల్లని వదులైన కాటన్ దుస్తులు ధరించాలి, మద్యం సేవించకూడదు, గదుల ఉష్ణోగ్రత తగ్గించే చర్యలు తీసుకోవాలి.

తెలుసుకుందాం..!





డా॥ ఎ. విజయమోహన్ రావు
ప్రొఫెసర్ & హెచ్‌వోడి
చర్మవ్యాధుల చికిత్సా విభాగం

## చిరచిరలాడే చర్మం... చిరాకుపెట్టే చెమటకాయల నుండి

# సత్వర ఉపశమనం పొందండి

వేసవికాలం వచ్చిందంటే చాలు మండే ఎండలు, భరించలేని చెమట. ఇది అందరికీ తెలిసినదే. వేడిమి, చెమట కొన్నిసార్లు ఇవే కాదు చెమటకాయలూ మొదలవుతాయి. ఈ కాలంలో ఇది చాలా మందిని బాధించే సమస్య. పిల్లల్లో మరీ ఎక్కువ. ఇదొక రకమైన చర్మవ్యాధి. వేడిగా ఉండే వాతావరణంలో ఈ సమస్య సర్వసాధారణం. పిల్లల్లో స్వేదగ్రంధులు పూర్తిగా రూపొందకపోవడంతో చిన్నారులలో ఇవి ఎక్కువ. వాటితో కలిగే చిరాకూ ఎక్కువే. ఒక్కోసారి వాటిని భరించలేక చిదిపేస్తూ ఉంటారు. ఫలితంగా సమస్య తీవ్రమవుతుంది. శరీరంపై కాసే ఈ కాత మనం కోరని కాత. కాయకముందే కోయాల్సిన కోత. ఈ కాతను రాల్చాలంటే కేవలం మందులు మాత్రమే చాలవు. కాసిని జాగ్రత్తలు కూడా తీసుకోవాలి.

చెమట లేదా స్వేదం చర్మం నుంచి ఉత్పత్తి అయ్యే ఒకరకమైన స్రావం. ఇది చర్మంలోని స్వేద గ్రంధుల నుంచి తయారవుతుంది. ఇది ముఖ్యంగా నీరు, వివిధ లవణాలతో కలసి ఉంటుంది. స్వేదంలో కొద్దిగా యూరియా వంటి మలిన పదార్థాలుంటాయి. అయితే స్వేదానికి దుర్వాసన ఉండక పోయినా, చెమట పట్టడం వల్ల శరీరంపై అభివృద్ధి చెందే ప్రాపియోనీ బ్యాక్టీరియా పెరగడం వల్ల దుర్వాసన వస్తుంటుంది (ఇలా దుర్వాసన రావడాన్ని బ్రోమ్ హైడ్రోసిస్ అంటారు). చెమట పట్టడం అనేది ఒక రకంగా శరీర ఉష్ణోగ్రతను నియంత్రించే విధానం. చెమట అధికమయినప్పుడు శరీరం మీద చెమటకాయలు ఏర్పడతాయి. వీటిని వైద్య పరిభాషలో 'మిలీరియా రుబ్రా' అంటారు.

వేసవిలో వేడి మూలంగా చాలా మందికి చర్మం పేలినట్లయి, చెమటకాయలు వస్తుంటాయి. జిడ్డు చర్మం గలవారికి ఈ సమస్య మరింత



ఎక్కువ. ఇలాంటి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటో చూద్దాం.

### చెమటకాయలు ఎలా వస్తాయి?

చర్మంలో ఎక్రైన్ స్వెట్‌గ్లాండ్స్ అనే చెమట గ్రంధులు ఉంటాయి. ప్రతి గ్రంధికి ఎక్రైన్ అనే ఒక నాళం (డక్ట్) ఉంటుంది. మన చర్మంలో సహజంగా స్టెఫలోకాకస్ ఎపిడెర్మిడిస్ అనే బ్యాక్టీరియా ఎప్పుడూ ఉంటుంది. ఈ బ్యాక్టీరియా వల్ల, మృత చర్మ కణాల వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోతాయి. స్వెట్‌డక్ట్‌కు అడ్డుపడి, చెమట కాయలాగా తయారవుతుంది. ఒక్కోసారి ఈ చెమటకాలలో చీము కూడా చేరుతుంది. దీనిని 'మిలీరియా పస్టులోసా' అంటారు.

ఈ చెమటకాయలను నిర్లక్ష్యం చేస్తే ఇవి పెద్ద గడ్డలుగా మారే అవకాశం లేకపోలేదు. దీన్ని పెరిపొరైటిస్ అంటారు. సాధారణంగా చెమటకాయలు వచ్చినచోట చెమట పట్టడం తగ్గిపోతుంది. ఒక్కొక్కసారి చెమట పూర్తిగా ఆగిపోతుంది. ఎందుకంటే పగిలినట్టుగా అయిన స్వేద నాళిక పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందడానికి కొద్దిరోజులు పడుతుంది. చెమట పట్టకుండా ఆగిపోవడానికి ఇదే కారణం.

### ఎవరికి వస్తాయి?

ఇవి పెద్దవాళ్ల కంటే పిల్లలకే ఎక్కువగా వస్తాయి. పుట్టిన బిడ్డ నుంచి సంవత్సరం లోపు వయస్సున్న పిల్లలలో అప్పుడే ఈ చెమటకాయల సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. ఎందుకంటే చిన్న పిల్లలలో ఈ స్వేదనాళం పూర్తిస్థాయిలో పనిచేయదు. అంటే అప్పటికి పూర్తిగా అభివృద్ధి చెందదు. అందువల్ల చెమట పట్టినప్పుడు, ఈ నాళిక త్వరగా పగిలినట్టు అయి, చెమట కాయలు వస్తాయి. ఇవి క్రింది కారణాల వలన వస్తాయి. చిన్న పిల్లలకు, పెద్దవారికి, ఎండలో ఎక్కువగా తిరిగే వారికి, చల్లటి ప్రదేశాల నుంచి వేడి ప్రదేశాలకు తరలి వెళ్లిన వారికి, బిగుతుగా ఒంటికి పట్టేసినట్టు ఉండే వస్త్రాలు ధరించేవారికి, జ్వరం వచ్చినవారికి.

చెమట పడితేనే చికాకుగా ఉంటుంది అటువంటిది చెమట కాయలు వస్తే ? చికాకు రెట్టింపు అవుతుంది. అంతేకాక ఏ పని చేయాలన్నా ఇబ్బందికరంగా ఉంటుంది. అందుకే తగు జాగ్రత్తలు తీసుకుని ఈ సమస్యను ముందుగానే నివారించుకోవడానికి ప్రయత్నించాలి. ఎన్ని చేసినప్పటికీ చెమట కాయలు ఎక్కువ బాధిస్తుంటే మాత్రం చర్మవ్యాధుల నిపుణుడిని సంప్రదించడం మంచిది.

### ఏయే ప్రదేశాలలో?

చెమటకాయలు శరీరం మీద చాలా భాగాలలో కనిపిస్తాయి. ముఖం, మెడ, చర్మం ముడత పడే చోట, వస్త్రాలు ఒరిపిడి ఉండే చోట. పిల్లలలో వీపు, మెడ, గజ్జలు, బహుమూలాలలో, పెద్దవారిలో మెడ, తల, వీపు, చంకలలో, పెద్దవారిలో మెడ, తల, వీపు, చంకలు, కాళ్ళు చేతులు.

**జాగ్రత్తలు :** కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ చెమటకాయల సమస్యను నివారించుకోవచ్చు. చెమట ఎక్కువ పట్టకుండా జాగ్రత్త పడాలి, వేడి వాతావరణంలోకి వెళ్లకూడదు, చల్లటి ప్రదేశాలు లేదా ఏ.సి ఉన్న చోట ఉండాలి. మందంగా ఉండి శరీరాన్ని చుట్టేసేలాంటి సింతటిక్ వస్త్రాలు ధరించకూడదు, బట్టల ఒరిపిడి లేకుండా చూసుకోవాలి, సాధ్యమయినంత వరకూ పల్చగా ఉండే నూలు వస్త్రాలు ధరించాలి, సబ్బును ఎక్కువగా వాడకూడదు, డాక్టరు సలహా మేరకు సన్‌స్క్రీన్ లోషన్‌లు వాడాలి, పిల్లలు ఎండలో చెమటపట్టే ఆటలు ఆడకూడదు, ఎక్కువగా మంచినీరు తాగుతుండాలి.


**చికిత్స :** తరచూ చన్నీటి స్నానం రోజుకి 3 నుంచి 4 సార్లు చేస్తుండాలి. క్యాలమిన్ లోషన్ వాడాలి, జింక్ ఆక్సైడ్ వాడటం మంచిది. నిపుణులైన వైద్యుని సలహాతో చికిత్స తీసుకోవాలి. తగ్గకపోతే చర్మవ్యాధుల నిపుణుని సంప్రదించి తగు చికిత్స పొందాలి.

కొన్ని సార్లు చుండ్రు కూడా నుదురు, బుగ్గల మీద చెమటకాయలు రావడానికి దోహదం చేస్తుంది, కాబట్టి చుండ్రు మరీ ఎక్కువగా ఉంటే చికిత్స తీసుకోవాలి, దిండు కవర్లు తరచుగా శుభ్రం చేసుకోవాలి, ముఖం పై జుత్తు పడకుండా చూసుకోవడమే కాదు, చెమటకాయలు ఉన్న చోట స్క్రబ్స్ అసలే ఉపయోగించరాదని గుర్తుంచుకోవాలి.

జిడ్డు చర్మం గల కొందరు పదే పదే సబ్బుతో ముఖాన్ని కడుక్కొంటూ ఉంటారు. ఇలా చేయటం మంచిది కాదు. దీంతో చర్మంలో పీహెచ్ స్థాయిలు అస్తవ్యస్తమవుతాయి. అయితే వాతావరణం బాగా వేడిగా, తేమగా ఉన్నపుడు మామూలు నీటితో ముఖాన్ని తరచూ కడుక్కుంటే ఇబ్బందేమి ఉండదు.

చెమటకాయలు వచ్చినచోట గోళ్లతో గోకటం ఏమాత్రం మంచిదికాదు. దీంతో ఇన్‌ఫెక్షన్ రావొచ్చు. దురద తీవ్రంగా ఉంటే డాక్టర్‌ని సంప్రదించడం తప్పనిసరి.

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డా॥ షేక్. ముషాహిద |
| స్వస్థలం | : నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాల, తిరుపతి (1981-1987) |
| ఎం.డి | : కర్నూలు మెడికల్ కాలేజ్, కర్నూలు (1992-1995) |
| అనుభవం | : అసిస్టెంట్ ప్రొఫెసర్ గా 1996-2001<br>అసోసియేట్ ప్రొఫెసర్ గా 2001-2005<br>ప్రొఫెసర్ & హెచ్‌వోడి గా 2005-2017<br>మొత్తం 22 సంవత్సరాలు. |
| ప్రస్తుతం | : ఆచార్యులు, అనస్థీషియా విభాగము, నారాయణ వైద్య కళాశాల |
| ఎగ్జామినర్ | : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక లోని వివిధ విశ్వవిద్యాలయాలు |
| సమర్పణ | : 4 జాతీయ పబ్లికేషన్స్<br>Authored a chapter "ANESTHESIA FOR TURP"<br>In Urology Text Book "BENINGN PROSTATIC HYPERPLASIA" |
| సభ్యత్వం | : ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థిషియాలజిస్ట్స్ జీవితకాల సభ్యులు |
| నినాదం | : "Teaching Students & Serving Patients" |




స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!
అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!
ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...
72888 89696
నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7

## నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ * ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్ * 24 గంటలు ఫార్మసీ సేవలు * ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

### Day Clinics (9 am to 9 pm)



డా॥ బాసం వేణుగోపాల్ — M.B.B.S., M.D., D.M (Neuro) — కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్
డా॥ మహేష్ — MBBS , MD (General Medicine) — జనరల్ ఫిజిషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు
డా॥ నూకల సునీల్ కుమార్ — MBBS, DTCD, DNB — పల్మనాలజిస్ట్ & స్లీప్ స్పెషలిస్ట్
డా॥ కరుణ కుమార్ రెడ్డి — MBBS, MS (General Surgery) — జనరల్ & ల్యాప్రోస్కోపిక్ సర్జన్
డా॥ బి. శ్రీకాంత్ — MBBS, MS (Ortho) — ఆర్థోపెడిక్ సర్జన్
డా॥ షేక్ షంషీర్ — MBBS, MS (ENT Surgeon) — చెవి, ముక్కు & గొంతు వ్యాధి నిపుణులు
డా॥ హసిని — MBBS, MS (OBGY) — గైనకాలజిస్ట్
డా॥ సి.హెచ్. సాహితి — MBBS, MD (DVL) — డెర్మటాలజీ & కాస్మటాలజీ
డా॥ యం. విజయ కీర్తి — MBBS, MS (Opthal) — ఆఫ్తాల్మాలజి
డా॥ యం. వెంకటేష్ — MBBS, MD (Radiology) — రేడియాలజిస్ట్
డా॥ లక్ష్మయ్య — BDS, MDS — ప్రోస్టోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్



నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్ డా॥ శ్రీనివాస్, ఎమర్జెన్సీ ఫిజిషియన్

నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్
16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.
ఫోన్: 0861-2358999, 2358912, 7288889689



ఎంతో మంది నవమాసాల తల్లులు...
అప్పుడే గర్భం దాల్చిన అమ్మలు...
మొదటసారి తల్లి అయిన అమ్మాయిలు...
ఆరోగ్యవంతమైన బోసినవ్వులు పూయిస్తు చిన్నారులు...
అందరి ఇంటి ఆనందాలమూట, అందరినోట ఒకే మాట...

నారాయణ మాతృసేవా పథకం
అమ్మతనానికి కమ్మనైన పథకం
పూర్తి వివరములకు సంప్రదించండి
Cell : 9490166055


## నారాయణ వైద్యశాలలోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



పడకలు : 1,440 ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీ విభాగాలు

* సాధారణ వ్యాధులు
* శస్త్ర చికిత్సలు
* కీళ్ళు, ఎముకల చికిత్స
* అత్యవసర చికిత్స
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
* చిన్నపిల్లల వ్యాధులు
* కంటి వ్యాధులు
* శ్వాసకోశవ్యాధులు
* చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
* చర్మవ్యాధులు
* మానసిక వ్యాధులు
* దంత వ్యాధులు
* రేడియాలజి
* అనస్థీషియా

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

* గుండె సంబంధిత వ్యాధులు
* గుండె శస్త్రచికిత్సలు
* మెదడు నరాల చికిత్సలు
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
* కిడ్నీ వ్యాధులు
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
* ఎండో క్రైనాలజి
* ఉదరకోశ వ్యాధులు
* ఉదరకోశ శస్త్రచికిత్సలు
* ప్లాస్టిక్ సర్జరి
* నియోనెటాలజి

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)
డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)
డా॥ విజయమోహన్ రెడ్డి చెన్నా రెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డా॥ శ్రీరామ్ సతీష్ (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డా॥ డి. రామ్మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)
సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)